NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

సోమవారం 28-10-2024





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్





పెద్ద దోర్నాల  నీలగిరి వార్త అక్టోబర్ 27.

మండల కేంద్రమైన పెద్ద దోర్నాలోని బొగ్గరపు సత్యమమ్మ కళ్యాణ మండపంలో అల్లు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎర్రగొండపాలెం  తాటిపర్తి. చంద్రశేఖర్నూతన వధూవరు లు అల్లు రామాంజనేయరెడ్డి, శిరీషలను  నిండునూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు శాలువలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. వివాహ వేడుకల్లో వైయస్ఆర్ సీపీ నాయకులు  గంట వెంకటరమణారెడ్డి,గంట గురువారెడ్డి, లాలు నాయక్, జి ధర్మానాయక్, డి కృష్ణారెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





లిఏలూరుజిల్లా నిలగిరి వార్త ప్రతి నిది

చింతలపూడి నియోజకవర్గం, లింగపాలెం మండలం, కలరాయనగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో, ఏలూరు ఆంధ్ర హాస్పిటల్ సౌజన్యంతో  ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. మొదట టిడిపి సీనియర్ నాయకుడు నందిగం సీతారామ తిలక్ (బాబి) రిబ్బన్ కట్ చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వివిధ ఆరోగ్య సమస్యతో  బాధపడుతున్న పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చారు. మధుమేహం, రక్తపోటు జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ స్వరూప్ రెడ్డి, స్త్రీ మరియు ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ శృతి, గుండె వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ శిబిరానికి తరలివచ్చిన రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వైద్య శిబిరంలో గుండె స్కానింగ్ ఉచితంగా చేశారు. రక్తపోటు, మధుమేహం నిర్ధారణ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఆరోగ్యపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలను వైద్య నిపుణులు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముసునూరి గంగాధర్, రాంబాబు, శ్రీకృష్ణ వరప్రసాద్, నందిగం శ్రీధర్, కొల్లి సుధాకర్, గద్దల సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు దోర్నాల విద్యార్థి ఎంపిక



పెద్ద దోర్నాల   నీలగిరి వార్త అక్టోబర్ 27.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న యు. మౌర్య చంద్ర సిద్ధార్థ, స్కూల్ గేమ్స్,ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి  అండర్ 17 కేటగిరి విపెంట్స్ హై జంప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, అద్భుతమైన ప్రతిభను కనబరిచి, రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్  పోటీలకు ఎంపికైనట్లు,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు  ఎస్.వి. నారాయణరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్స్ పి.రామ నాయక్, హెచ్.రామా నాయక్  లు తెలిపారు.

# ప్రాంతీయ పార్టీలొద్దు.. కాంగ్రెసే ముద్దు : షేక్ సైదా

- రాష్ట్రానికి ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యం : పాలపర్తి విజేష్ రాజ్
- దేశంలో ప్రజాస్వామ్యం..కాంగ్రెస్తోనే అమలు : కైపు కృష్ణారెడ్డి
- రాజకీయ వ్యవస్థకు మతం తోడ్పడటం ప్రమాదం : రీహానా భాను
- దేశంలో నియంతృత్వ పాలన సాగుతోంది : పోలు మరియమ్మ






బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

ఏపీ పి.సి.సి.అధ్యక్షురాలు వైయస్ షర్మిలారెడ్డి నేతృత్వంలో విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నాడు ప్రకాశంజిల్లా కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో సమావేశం ఏర్పాటుకు అనుమతి లభించడంతో ఒంగోలు పట్టణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నేతలతో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ వికేంద్రీకరణ అనేది కేవలం నామమాత్రం గా కాగితాల పైనే నిలిచి పోతుందన్ని, దేశంలో ఓటరు నిలువు దోపిడీకి గురవుతున్నారని,ఓటరు యొక్క సార్వభౌమత్వం తాకట్టుకు గురైతుందన్ని, దేశంలో ఎన్ డి ఏ ప్రభుత్వం అసమర్ధ పరిపాలనతో ఓటర్లు రానున్న రోజుల్లో శాశ్వత బానిసత్వంలోకి పోయే పరిస్థితి నెలకొంది అంటూన్నే ఆంధ్రాలో ప్రాంతీయ పార్టీలు వద్దు..కాంగ్రెస్ పాలనే ముద్దు అని ఆయన రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం " పాలపర్తి విజేష్ రాజ్ " మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా రావాలంటే దేశ ప్రధానిగా కాంగ్రెస్ పార్టీ దిక్సూచి,ఆశా కిరణం "రాహుల్ గాంధీ"ని దేశ ప్రధాని అయిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదాపైనే తొలి సంతకం అంటూ రాహుల్ ఇప్పటికే ప్రకటించడం గర్వించదగ్గ విషయమని సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్చార్జి "పాలపర్తి విజేష్ రాజ్ "పేర్కొన్నారు. తదుపరి సీనియర్ నాయకులు కైపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం రోజురోజుకు అణిచివేతకు గురవుతుందంటూ,దేశంలో కులం,మతం అని 2 లక్ష్యాలతోనే నియంత పాలన కొనసాగుతుందంటూ,ఇప్పటికైనా దేశంలో నిజమైన ప్రజాస్వామ్యం కొనసాగాలంటే దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ఎంపిక జరగాల్సిందే అని అంటూ ఇందుకు వామపక్ష పార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చి రానున్న 2029 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి తగిన శాస్త్రి జరిపించాల్సిందే అంటూ ఆయన పిలుపునిచ్చారు.తదుపరి కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు షేక్ రీహానా భాను మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వాలు పనితీరు రాజకీయాల్లో ఎన్ని అవినీతి పనులు చేసిన భక్తులుగా ఉంటే చాలుననే ధోరణికి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నాయి అంటూ,తద్వారా రాజకీయ వ్యవస్థకు మతం తోడ్పడటం చాలా ప్రమాదకరమని దేశ ప్రజలు గుర్తించాలంటూ ఆమె హితవు పలికారు.చివరగా కాంగ్రెస్ పార్టీ మహిళ కార్యకర్త పోలు మరియమ్మ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనలో పేరుకు మాత్రమే ప్రజా స్వామ్యం, ఆచరణలో అనేక రీతుల్లో నియంతృత్వం కొనసాగుతుందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు సమాజ సేవ చేయాలి

### ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ సర్వసభ్య సమావేశంలో ఎంపీ వద్దిరాజు




ఖమ్మం నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:

వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటూనే సమాజ సేవ కూడా చేస్తే బాగుంటుందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.తెలంగాణ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం,సదస్సు నగరంలోని గాయత్రి ఫంక్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు కోటి ఇరవై లక్షల వంట గ్యాస్ వినియోగదారులు ఉన్నారని,వరదలు వంటి విపత్తులు సంభవించినప్పుడు,ఆపదలో చిక్కుకున్న సందర్భాలలో సాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉంటుందన్నారు.కేవలం సంపాదనపైనే దృష్టి పెట్టకుండా అనుకోని విపత్తులు చోటు చేసుకున్నప్పుడు వెంటనే స్పందించి సహాయక చర్యల్లో పాల్గొనడం వల్ల ఆత్మ సంతృప్తి కూడా లభిస్తుందన్నారు. డిస్ట్రిబ్యూటర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని,సంబంధిత కేంద్ర మంత్రితో రెండు మూడు సందర్భాలలో సమావేశం కూడా ఏర్పాటు చేయించిన విషయాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ప్రతి ఏటా డీలర్ షిప్ లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవలసిన అవసరం లేకుండా గత ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన మేలును మర్చిపోకూడదన్నారు. వంట గ్యాస్ కారణంగా ప్రమాదాలు చోటు చేసుకోకుండా సురక్షా పైపులను డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వమే ఉచితంగా అందజేయాల్సిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు చెప్పారు. ఇందుకు కేవలం 50 లేదా 60కోట్లు రూపాయలు మాత్రమే అవుతాయని,ఇది రాష్ట్ర ప్రభుత్వానికి పెద్ద భారం కూడా కాదని సదస్సుకు హాజరైన ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్ దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవి చంద్రను అసోసియేషన్ అధ్యక్షుడు కల్లూరి జగన్మోహన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు మేళ్లచెర్వు వెంకటేశ్వరరావు,చరణ్, శ్రీకాంత్ తదితరులు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. సదస్సులో మరికల్ పోత సుధీర్ కుమార్, నాగసాయి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.సదస్సు సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ఎంపీ రవిచంద్ర సందర్శించారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ బుట్టా రేణుక





ఎమ్మిగనూరు నీలగిరి వార్త  (27 అక్టోబర్)

పట్టణంలోని ఎద్దుల మార్కెట్ దగ్గర ఎమ్మిగనూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్  బుట్టా రేణుక (పి.ఎ) రవి కుమార్ రెడ్డి  నూతన గృహప్రవేశానికి హాజరైన బుట్టా రేణుక ,బుట్టా శివ నీలకంఠ,బుట్టా ప్రతుల్  ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల రాష్ట్ర వీరశైవలింగయత్ అధ్యక్షుడు వై.రుద్ర గౌడ్, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, వివిధ మండల ఎంపీపీలు,కన్వీనర్లు, జెడ్పిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచులు, మున్సిపల్ కో ఆప్షన్ మెంబెర్స్, ఎంపిటిసిలు,వార్డ్ ఇన్చార్జిలు, వార్డు నాయకులు,  గ్రామాల నాయకులు, రిపోర్టర్లు, సోషల్ మీడియా సభ్యులు, పాల్గొన్నారు.

## మత్స్య కార్మిక కుటుంబాల అభ్యున్నతే లక్ష్యం

### మిడ్ మానేరు రిజర్వాయర్ లో చేప పిల్లల విడుదలలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### రుద్రవరంలో ఉచితంగా 80 వేల చేప పిల్లల విడుదలకు శ్రీకారం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్  మత్స్య శాఖ ఆధ్వర్యంలో మిడ్ మానేరు పరిధిలోని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరంలో ఉచితంగా 80 వేల చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు ముఖ్యమంత్రి మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీతో ఉచిత చేప బిల్లులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని యజ్ఞంల నిర్వహిస్తున్నారని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా 53 కోట్ల చేప పిల్లల విడుదల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికులకు ఐదు లక్షల ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు మిడ్ మానేరు జలాశ పరిధిలోని రుద్రావరం గ్రామంలో గతంలో కేజీ కల్చర్ చేప పిల్లల పెంపకంపై  మత్స్యకారులు ముందుకు వస్తే సబ్సిడీ ద్వారా కేజీ కల్చర్ చేపల యూనిట్ మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా కార్మిక ధార్మిక క్షేత్రంగా విరజిల్లుతుందని అన్నారు  చేశారని గుర్తు చేశారు.జిల్లా లోని 8642 మత్స్య కార్మిక కుటుంబాలకు చేతినిండా పని, ఆర్థికంగా ప్రగతిలోకి తీసుకువచ్చేందుకు మత్స్య శాఖ ఆధ్వర్యంలో మిడ్ మానేరులోహుమొత్తం 14 లక్షల పైచిలుకు చేప పిల్లలను విడుదల చేయనున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా మొదటి విడుతలో 80 వేల చేప పిల్లలను ఈ రోజు విడుదల చేశామని తెలిపారు కార్యక్రమంలో ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్ జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి అర్బన్ తాసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వెలుగొండ ప్రాజెక్టు రెండవ టన్నల్‌ను సందర్శించిన ఉదయగిరి వెలుగొండ సాధన సమితి



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త  అక్టోబర్ 27.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, కొత్తూరు గ్రామం వద్ద ఉన్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును రెండవ టన్నల్‌ను ఉదయగిరి వెలుగొండ సాధన సమితి నాయకులు, డాక్టర్ ప్రసాదు, నారాయణ, వెంగళరావు, వెంకటయ్య, దస్తగిరి, గుండ రెడ్డి. వెంకటేశ్వర్ రెడ్డి, పూర్ణ కంటి తిరుమలయ్యలు ఆదివారం సందర్శించారు. డాక్టర్ ప్రసాద్, వెలుగొండ ప్రాజెక్టు అధికారులతో మాట్లాడి రెండవ టన్నులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

## నేడు సిడిసి చైర్మన్‌గా నియామక పత్రం అందుకోనున్న అసద్ గంజ్ మాజీ సర్పంచ్ ముబీన్



**జహీరాబాద్ ,**

జహీరాబాద్ నియోజకవర్గం అసద్ గంజ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్ ను సి డి సి చైర్మన్‌గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొందని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. అందులో భాగంగా సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా చేతుల మీదుగా మహమ్మద్ ముబీన్ సి డి సి చైర్మన్ గా నియామక పత్రాని అందుకోనున్నారు. గతంలో వారు 5 సార్లు సర్పంచ్ గా, 1 సారీ ఏకగ్రీవంగా సర్పంచ్ గా, 3 సార్లు జహీరాబాద్ తాలుక సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా అలాగే బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా పదవులు చేపట్టారు. అయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు సి డి సి చైర్మన్ గా నియమిస్తూ తీసుకొన్న నిర్ణయం పట్ల నియోజకవర్గం పరిధిలో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జన్మదిన వేడుకలో పాల్గొన్న మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**

ముంగి గ్రామంలోని ఎస్ ఆర్ కె ఫంక్షన్ హాల్ లో జరిగిన గుంజెట్టి గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ కుమార్తె మొదటి పుట్టిన రోజు వేడుకలో మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ జడ్పీటీసీ చంద్రప్ప, మాజీ ఎంపీటీసీ శివకుమార్, సొసైటీ డైరెక్టర్ శివకుమార్, బస్వారాజ్, గోపాల్, శ్రీను నియోజకవర్గ నాయకులు బిజీ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన ఎమ్మెల్యే మరియు డీసీఎంఎస్ చైర్మన్



**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**

అస్వస్థతకు గురై ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థులను ఆదివారం ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ పరామర్శించారు. కస్తూర్బా గాంధీ హాస్టల్ లో 10 మంది విద్యార్థులకు అసశ్వాస్తకు గురై బాధపడుతున్నారని తెలుసుకొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ శివ కుమార్ ఆసుపత్రికి చేరుకొని విద్యార్థుల ఆరోగ్య పరిస్థిని తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అధించాలని డాక్టర్లకు ఆదేశించారు. అధైర్యపడొద్దని విద్యార్థులకు , విద్యార్థుల తల్లి తండ్రుల కు ధైర్యం చెప్పారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సి డి సి చైర్మన్ బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు , డా శ్రీహరి , ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , కేతికి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్ , మాజీ జెడ్పిసి కొండల్ రెడ్డి , శ్రవణ్ రెడ్డి , రాజేందర్ నాయక్ , తదితరులు ఉన్నారు.

## బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు అందుకున్న పందిరి జ్యోతి వెంకన్న




**దేవరకొండ నీలగిరి వార్త**

ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ చైర్మన్ పందిరి జ్యోతి వెంకన్న కి జాతీయ బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీస్అవార్డును ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తీసుకోవడం జరిగినది. ఆమె చేసిన సేవలను గుర్తించి బెస్ట్ సోషల్ సర్వీస్ సొసైటీ అవార్డు అందుకున్నారు. నాలుగు సంవత్సరాలుగా ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీని ప్రతి సంవత్సరం అంచల్ అంచల్గా ఎదుగుతూ నాలుగో సంవత్సరంలో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని ఆదరణ ఫ్రెండ్స్ గ్రూప్ ఆఫ్ సొసైటీ చైర్మన్ పందిరి జ్యోతి వెంకన్న అన్నారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్నో సినిమా పాటలు రచించిన మన్యశ్రీ మల్లిక్ విచ్చేసి అవార్డు తీసుకున్న పందిరి జ్యోతి వెంకన్న సేవలను ఆయన కొనియాడారు.ఈ అవార్డు ఇచ్చిన బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ గారికి కృతజ్ఞతలు తెలిపారు అదేవిధంగా బీసీ సంఘ నాయకులు అవార్డు కమిటీ మెంబర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ గారి కూడా కృతజ్ఞతలు తెలిపారు .

## జహీరాబాద్‌లో బీజేపీ సభత్వ నమోదు కార్యక్రమం





**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**

జహీరాబాద్ పట్టణములో బీజేపీ సభత్వ నమోదు కార్యక్రమంలో బాంగంగా క్రియాశీల సభ్యత్వం గురించి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదేల్లి రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదేల్లి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ దేవి దేవతల పై ఇటీవల జరుగుతున్న దాడుల కు నీరసంగా జహీరాబాద్ లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో లో జరిగిన ర్యాలీ సందర్భంగా జరిగిన సంఘటన పై పోలీసులు అత్యుత్సహం ప్రదర్శించి బీజేపీ, హిందూ సంఘాల నాయకుల పై కెసులు వేసి రిమాండుకు పంపడం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే పోలీసులు వేసిన కేసును వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఇంకను కార్యకర్త ల ఇండ్లకు వెళ్లి వారిని భయభ్రాంతులకు గురిచేయడం మానుకోవాలని ఆయన అన్నారు. లేని పక్షంలో ఈ సంఘటన పై జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నవ్ బాద్ జగన్నాథ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రచార సహా కార్యదర్శి సుధీర్ బండారి, జిల్లా సహా కోశాధికారి ప్రొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యదర్శి అరుణ కౌలస్, ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షులు శివాజీ పాటిల్, శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, కృష్ణా రెడ్డి, వివిధ మండల, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, ఎం.జి. దుర్గయ్య, ఓంకార్, వైద్యనాథ్, పాలింకర్ సంతోష్, శ్రీకాంత్, పూల సంతోష్, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పూర్తి చేయడంలో ఇంత నిర్లక్ష్యం ఎందుకు?

- బ్రిడ్జి పనులు ప్రారంభమై 5 సంవత్సరాలైన ఇంకా అసంపూర్తిగానే బ్రిడ్జి పనులు..
- అయితే మరీ దారుణంగా తయారైనా సర్వీస్ రోడ్డు
- నానా అవస్థలు పడ్తున్న వాహనదారులు
- మాజీ టి ఎస్ సి సి డి సి చెర్మన్ వై. నరోత్తం



**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జ పనులు పూర్తి కాక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని మాజీ టి ఎస్ సి డి సి చైర్మన్ వై.నరోత్తం ఆరోపించారు. ఈ సందర్భంగా వారు సోమవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ... రైళ్ల రాక పోకలతో జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వారి సౌకర్యార్థం 2019లో 90 కోట్ల అంచనాలతో 39 కోట్లతో 3 సంవత్సరాలలో నిర్మాణం పూర్తి చేయుటకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం చేసుకొని రైల్వే ఓవర్ బ్రిడ్జ నిర్మాణం ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. నిర్మాణ పనులు ప్రారంభించి నేటికి 5 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు బ్రిడ్జను పూర్తి చేయలేదని, అసంపూర్తిగానే మిగిల్చారని తెలిపారు. సర్వీస్ రోడ్డు అయితే మరీ దారుణంగా తయారైందని, ఈ రోడ్డుపై వాహనదారులు ప్రయాణించాలంటే నానా అవస్థలు పడ్తున్నారని తెలిపారు. వర్షాలు పడితే ఈ రోడ్డు పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని, అటు బ్రిడ్జ పూర్తి కాక ఇటు సర్వీస్ రోడ్డుపై ప్రయాణించలేక ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. బ్రిడ్జ అంచనాలలో సర్వీస్ రోడ్డుకు కేటాయింపులు ఉండగా ఎందుకింత నిర్లక్ష్యం అని, గతంలో ఆర్.అండ్.బి అధికారులను సంప్రదించగా పూర్తి అవుతున్నది అని చెప్పడమే కానీ పూర్తి చేసింది లేదని అన్నారు. దీని అంచనా విలువ 90 కోట్లు కాగా బ్రిడ్జ నిర్మాణ విలువ కేవలం 39 కోట్లు ఉండగా మిగతా 51 కోట్లు దేనిపై ఖర్చు చేస్తున్నారో అర్థంకావడం లేదని అన్నారు. సకాలంలో ఆ బ్రిడ్జ్ ను కాంట్రాక్టర్ ఎందుకు పూర్తి చేయలేదని, అతడిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సుమారు సం వత్సరం కావస్తున్నా ప్రజల ఇక్కట్లను ఎందుకు అర్థం చేసుకో వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జను పూర్తి చేయించడంలో ఎందుకు విపలమైనారని ప్రశ్నించారు. బ్రిడ్జను పూర్తి చేయడంలో ఆలస్యం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకుని, ఏ మాత్రం నియోజకవర్గ ప్రజలపై ప్రేమ ఉన్న తక్షణమే బ్రిడ్జ్ ను పూర్తి చేసి ప్రజలకు మేలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## హలో బీసీ చలో మిర్యాలగూడ బీసీ గర్జన పోస్టర్ విడుదల

**నీలగిరి వార్త /అక్టోబర్ 27 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**

ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో పత్రికా సమావేశంలో భాగంగా తమ్మడబోయిన అర్జున్ ఆధ్వర్యంలో బీసీ గర్జన పోస్టర్ విడుదల చేసిన తీన్మార్ మల్లన్న మరియు బీసీ సంఘం నాయకులు

హలో బీసీ చలో మిర్యాలగూడ

బీస గర్జన సభ

స్థలం : ఎన్ఎస్‌పి క్యాంపు గ్రౌండ్ మిర్యాలగూడ

తేది : 3/11/2024 ఆదివారం సాయంత్రం : 3.గంటలకు ముఖ్య అతిథులుగా: ఆర్ కృష్ణయ్య , తీన్మార్ మల్లన్న , నేతి విద్యాసాగర్ , జాజుల శ్రీనివాస్ గౌడ్, తమ్మడబోయిన అర్జున్ మరియు బీసీ ముఖ్య నాయకులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో సూర్యారావు మారం శ్రీనివాస్ అశోక్ లోహిత్ కోలా సైదులు మరియు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.



## పలు కార్మిక సంఘాలు ఐ ఎన్ టి యు సిలో చేరిక



**కండువా కప్పి ఆహ్వానించిన రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్**

**నీలగిరి వార్త, హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఐ ఎన్ టి యుసి కార్యాలయంలో ఆదివారం వివిధ యూనియన్లకు చెందిన బిల్డింగ్ వర్కర్స్ (పెయిం టింగ్,) ఐ ఎన్ టి యు సిలో చేరారు.

హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పెయింటింగ్ వర్కర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిట్యాల అమర్నాథ్ రెడ్డి నాయకత్వన ఐ ఎన్ టి యు సి లో చేరారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ వారికి ఐఎన్‌టియుసి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యరగాని నాగన్న గౌడ్ మాట్లాడుతూ బిల్డింగ్, కన్స్ట్రక్షన్ బోర్డులో గత 2011 నుంచి అమలవుతున్న అన్ని పథకాలను నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలాంటి సవరణలు లేకుండా, పకడ్బందీగా అమలు చేయాలని, అదే విధంగా లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు అలసత్వం లేకుండా ఆన్ లైన్‌లో సేవలను త్వరిత గతిన చేయాలని కోరారు.

హుజూర్ నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కార్మికులు, కర్షకుల కొరకు,యువత కొరకు నూతన ఇండ్ల నిర్మాణం,ఐటిఐ కాలేజీ,స్కిల్ డెవలప్మెంట్ ఇనిస్టిట్యూట్లను ఏర్పాటు చేసి,ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నారని నాగన్న తెలిపారు. యూనియన్‌లో చేరిన నాయకులలో ఎస్.వీరయ్య,బాబా, నాగేశ్వరరావుతో బాటుగా,సభ్యులు చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య,జిల్లా నాయకులు చింతకాయల రాము ముదిరాజ్,ఎస్.కె. అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ చైర్మన్ తన్వీర్



**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**

జహీరాబాద్ నియోజకవర్గం కోహిర్ మండలం దిగ్వాల్ గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ దుర్గాదేవి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో మాజీ టిజిఐడిసి చైర్మన్ మహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మహమ్మద్ తన్వీర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారెడ్డి, వెంకట కృష్ణ రెడ్డి, సతీష్ గౌడ్, చంద్రప్ప, నియోజకవర్గ నాయకులు బిజీ సందీప్, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్ సాగర్, శ్రీకాంత్, సాయితేజ, శ్రీ దుర్గాభవాని ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వివాహ శుభాకార్యానికి హాజరైన మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్



**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**

జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ముంగి ఆశ్రమం లో జరిగిన గుంజెట్టి గ్రామస్థులు సాంబాశివుడు కుమారుని వివాహ వేడుకలో మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ జడ్పీటీసీ చంద్రప్ప, మాజీ ఎంపీటీసీ శివ కుమార్, సొసైటీ డైరెక్టర్ శివకుమార్, బస్వారాజ్, శ్రీను, గోపాల్, నియోజకవర్గ నాయకులు బిజీ సందీప్, విట్టల్, సంగమేష్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని ఉస్మానియా ఆసుపత్రికి తరలింపు...

**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**

సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న న్యాల్కల్ కేజీబీవీ పాఠశాల విద్యార్థిని అశ్విని ఆదివారం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అశ్వినికి దగ్గు ఎక్కువ కావడంతో హైదరాబాద్కు తరలించినట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ కుమార్ తెలిపారు. మిగతా విద్యార్థులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.



## నేడు జహీరాబాద్లో జాబ్ మేళా




**జహీరాబాద్ నీలగిరి వార్త 27:**

జహీరాబాద్ పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో సోమవారం టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరి కుమార్ తెలిపారు. డిగ్రీలో ఎంపీసీ, బీజెడ్సీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. జాబ్ మేళాకు హాజరయ్యే వారు రిజ్యూమ్, పాస్ సైజ్ ఫోటోతో ఉదయం తొమ్మిది గంటలకు హాజరు కావాలని కోరారు.

## బీసీ గర్జన సభకు తరలి రావాలి

**మాజీ సర్పంచ్ నాగవెల్లిమధు**

**నీలగిరి వార్త /అక్టోబర్ 27 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**



వచ్చేనెల మూడవ తారీఖు జరగనున్న బీసీ గర్జన సభకు బీసీలందరూ ఐక్యత రాగంతో తరలిరావాలని వేములపల్లి మాజీ సర్పంచ్ నాగవల్లి మధు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎవరి హక్కుల కోసం వాళ్లు పోరాటంలో తప్పులేదు అందులో భాగంగానే మన హక్కుల కోసం, మన రాజ్యాధికారం కోసం న్యాయంగా పోరాడుతున్నామని ఆయన అన్నారు. నవంబర్ మూడో తారీఖున జరగబోయే సభకు బీసీలంతా పార్టీలకతీతంగా, తరలివచ్చి మన బీసీ సత్తా ఏమిటో చూపించాలని ఆయన కొనియాడారు. ఈ సభకు గాను రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీలు అతిరథ మహారాజులందరూ అనగా నిత్యం ప్రజల పక్షాన ఉండి పోరాటం చేసినటువంటి వ్యక్తి ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్రంలో ఉన్నటువంటి బీసీ ముఖ్య నాయకులంతా హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

# పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- ఎస్ఐ. ప్రవీణ్ కుమార్





**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: అక్టోబర్ 27**

మునగాల:ఆటోడ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఆదివారం జాతీయ రహదారి 65పై మండల పరిధిలోని బరాఖత్ గూడెం అవస గ్రామమైన శ్రీనివాస్ నగర్ కాలనీ వద్ద ఆటోలను తనిఖీ నిర్వహించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరిస్తున్న తొమ్మిది ఆటోలపై కేసును నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని ప్రమాదాలకు గురికావద్దని ఆటో డ్రైవర్లను హెచ్చరించారు. నలుగురు ఎక్కవలసిన ఆటోలో 16 మంది కూలీలు ప్రయాణిస్తుండడంతో కూలీలకు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. గతంలో ఆటోలలో పరిమితికి మించి ప్రయాణిస్తున్న కూలీలకు జరిగిన రోడ్డు ప్రమాదాల గురించి వారికి వివరించారు. వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శివ, ఖాజా,తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ఈఓ కె.వినోద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన రాజరాజేశ్వర ఆలయంలో ఆదివారం సెలవు దినం అయినందున రాజన్న ఆలయం నకు భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో ఆలయ ఈఓ రాజన్న ఆలయ కళ్యాణకట్ట ప్రసాదాల విక్రయశాల ముఖ్య అలయం మరియు నిత్యకల్యాణ మండపం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు కల్యాణకట్ట లోని నాయి బ్రహ్మణలు భక్తుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తే కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు లడ్డు పులిహోర ప్రసాదాల తయారీలో శుచి శుభ్రత పాటించాలని ప్రసాదాల నాణ్యతను విధిగా పరిశీలించాలని సంబంధిత ఉద్యోగులకు సూచించారు ఆలయ ప్రాంగణంలో పారిశుద్ధ్యం ఉండేలా చర్యలు తీసుకోవాలని సానిటరీ ఇంచార్జిలకు తెలిపినారు వీరి వెంట ఆలయ ఈఈ రాజేష్ ఏఈఓ శ్రవణ్ డీఈ మహిపాల్ రెడ్డి పర్యవేక్షకులు తిరుపతిరావు ఉన్నారు సుమారు గా 40 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు రాజన్న సన్నిధిలో ఇప్పటికైనా ఆలయ అధికారులలో మార్పు రావాలని ప్రజలు కోరుతున్నారు ఇట్టి విషయంపై ఈవో వినోద్ రెడ్డి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం రూరల్ మండలం, తిరు మలాయపాలెం మండలంలోని లబ్ధిదారులకు క్యాంప్ కార్యా లయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి అందించారు. ఖమ్మం రూరల్ మండలానికి చెందిన 37మంది లబ్ధిదారులకు రూ. 12,26,500 విలువ చేసే చెక్కులను, తిరుమలా య పాలెం మండలానికి చెందిన 18మంది లబ్ధిదారులకు రూ. 6, 04,500విలువ చేసేచెక్కులనుపంపిణీచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడ మంగీలాల్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కర్లపూడి భద్రకాళి, జడల నగేష్ గౌడ్, పంతులు నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, ప్రతా పనేని రఘు, తమ్మినేని నవీన్, చల్లా కృష్ణ తదితరులున్నారు.

# వికాస తరంగిణి ఆధ్వర్యంలో పేదలకు నూతన వస్త్ర బహుకరణ

**వికాస తరంగిణి సేవలు అమోఘం**

**ప్రముఖ వ్యాపారులు మీలా మహదేవ్, మొరిశెట్టి శ్రీనివాసులు**

**ఘనంగా శ్రీ చిన్న జీయర్ స్వామి వారి పుట్టినరోజు వేడుకలు**





**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**

సూర్యాపేట పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం వికాస తరంగిణి సూర్యాపేట వారి ఆధ్వర్యంలో సుమారు 800 మందికి పైగా బీదలకు శ్రీ చిన్న జీయర్ స్వామి వారి పుట్టినరోజును పురస్కరించుకొని దీపావళి పండుగ రోజు బీదలు నూతన వస్త్రాలు కట్టు కోవా లని ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం శ్రీ చిన్న జీయర్ స్వామి వారి శిష్యులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు. పండగ అంటే అందరూ సంతోషంగా ఉం డాలనేది ప్రధాన ఉద్దేశం అని అందుకని శ్రీ జీయర్ స్వామి వారి ప్రవచనాలతో ఉత్తేజితులైన వారి శిష్యులు అందరూ కలిసి ఇలాంటి సేవలు చేయడం సమాజం హర్షిస్తుందని ప్రముఖ వ్యాపారులు మీలా మహాదేవ్, మొరిశెట్టి శ్రీని వాసులు అన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, టి ఎస్ వి సత్యనారాయణ మాట్లాడుతూ వికాస తరంగిణి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అందులో భాగంగానే ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం అర్చకులు మురళీధరాచార్యులు, సంకర్షణ ఆచార్యులు , శ్రీహరి ఆచార్యులు బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మాధవరావు, అరుణమ్మ, జ్ఞానకుమారి, మంజుల, హైమావతి, శ్రీరంగం వల్లి ,ఉల్లెందుల అరుణ, వెంపటి విజయ, కొత్తపేట మాధవి, ఉపేంద్ర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గండూరి యువసేన నిర్వహించిన బంపర్ డ్రాలో యమహా 125 సిసి బైక్ గెలుచుకున్న వెంపటి నాగరాజు



**విజేతకు బైక్‌ను అందజేసిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు**

**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**

గండూరి యువసేన ఆధ్వర్యంలో యమహా సిగ్నస్ జెడ్ ఆర్ రే 125%ఎ%బైక్‌ను లక్కీ డ్రాలో విద్యానగర్ కు చెందిన వెంపటి నాగరాజు గెలుపొందారు. ఆదివారం నాడు సాయంత్రం 6 గంటలకు గండూరి జానకమ్మ రామస్వామి ఫ్రీ ప్యూరీ ఫైడ్ మినరల్ వాటర్ ప్లాంట్‌లో ర్వహించిన బంపర్ డ్రా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 20 కన్సొలేషన్ బహుమతులకు డ్రాను అక్కడకు విచ్చేసిన విద్యార్థులతో నిర్వహించి , 20 మందిని ఎంపిక చేశారు. అనంతరం యమహా 125 సిసి బైక్ డ్రాను వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ చేతుల మీదుగా నిర్వహించారు. కూపన్ నంబర్ 880 స్థానిక వ్యాపారి వెంపటి నాగరాజు యమహా 125 సిసి ని గెలుచుకున్నారు. యమహా బైక్ గెలుచుకున్న వెంపటి నాగరాజు కు వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు అభినందనలు తెలిపారు. బైక్ ను వెంపటి నాగరాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో 33 వ వార్డు బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మీలా వంశి, బెజగం ఫణి, మంచాల శ్రీనివాస్, గండూరి యువసేన సభ్యులు సందీప్, భిక్షం, కళ్యాణ్, అనిల్, మహేష్, ఇస్మాయిల్ , వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



తెలంగాణ ఉద్యమకారుల పోరం రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశమునకు జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంనకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాలలో కళాకారుల ప్రెస్ మీట్ లో భాగంగా ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ నందు జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కళాకారులను గత ప్రభుత్వం పూర్తి విస్మరించారని గుర్తు చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ ఉద్యమ కళాకారులను గుర్తించడానికి వెంటనే ఒక కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమ కళాకారుల గుర్తింపు కార్డులు అందజేయాలి కళాకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అర్హులైన ఉద్యమ కాళాకారులకు నెలకు 25 వేల రూపాయలు వేతనం అందజేయాలి కొత్తగా సాంస్కృతిక సారథిలో 1000 మంది కళాకారులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి అర్హులైన ఉద్యమ కళాకారులను గుర్తించి 250 గజాల జాగా లేదా రెండు గదుల ఇల్లు ఉచిత రైలు బస్సు సౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుని వేడుకుంటూ కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుచున్నాము సమావేశం అనంతరం స్వర్గీయ వారాల నారాయణ రంగస్థలం నటులు జ్ఞాపకార్థం వారి కుమారుడైన వారాల దేవయ్య కళా సంస్థలకు డోలక్ మరియు మూడు జతల తాళాలను రాష్ట్ర కన్వర్ యెల్ల పోశెట్టి మరియు ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బొడ్డు రాములు జిల్లా కార్యవర్గ సభ్యులకు అందజేశారు జిల్లా కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దేవయ్య కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు సమైక్య జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి మనువాడ లక్ష్మీనారాయణ గుమ్మడి రాజేశం గౌడ్ మారం ప్రవీణ్ కుమార్ గంగ శ్రీకాంత్ మామిండ్ల సత్తయ్య అన్నారపు హరీస్ ఎర్ర రవి రాజా కళాకారులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పర్యటనలో పాల్గొన్న తహశీల్దార్

**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 27.**



ముదిగొండ మండల పరిధిలోని చిరుమర్రి గ్రామంలో బీటీ రోడ్ శంకుస్థాపన కు విచ్చేసిన సందర్భంగా చిరుమర్రి గ్రామంలో రూ.6 కోట్ల 75 లక్షల రూపాయలతో చిరుమర్రి నుంచి వెంకటాపురం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల రెవిన్యూ అధికారి తహశీల్దార్ సునిత ఎల్జిబెత్ అనంతరం ముదిగొండ మండల కేంద్రంలోని మాజీ జడ్పీటీసీ బుల్లెట్ బాబు స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల లీస్టు తయారు చేయడంతో వాటిపై సంతకం చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది ఆర్ ఐ వహీదా సుల్తానా, ఆర్ ఐ ప్రసన్న కుమార్, వ్యవసాయ అధికారులు, ఎంపీఓ వాల్మీకి కిషోర్, విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం వేములవాడ రూరల్ బోయినపల్లి చందుర్తి నాలుగు మండలాల ల్యాబ్ టెక్నీషియన్స్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. కార్యవర్గ అధ్యక్షులుగా సుగూరి ప్రభాకర్ గౌరవ అధ్యక్షులు సగ్గు శేఖర్ ఉపాధ్యక్షులు దమ్ము రాము ప్రధాన కార్యదర్శి గోస్కుల నరసయ్య సెక్రటరీ జోగం శేఖర్ ప్రచార కార్యదర్శి సుగుణాకర్ క్యాషియర్ రాజేష్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా నియమించుకున్నారు ఈ సందర్భంగా నాణ్యమైన వైద్య పరీక్షలు ప్రజలకు చేస్తామని అన్నారు.

# సంజీవ్ రెడ్డి, రాధ కుమారి దంపతులకు సన్మానం



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ సంజీవ్ రెడ్డి, రాధ కుమారి దంపతులను ఆదివారం ఇలందు క్లబ్ వేదికగా ఘనంగా సన్మానించారు. ఈ నెల చివర్లో పదవి విరమణ చేయుచున్న సంజీవ్ రెడ్డి సింగరేణి సంస్థకు, కార్మికులకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఎంఎస్ నాయకులు నాతాడి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సంజీవ్ రెడ్డి, రాధ కుమారి దంపతులు సేవలు కార్మిక ప్రాంత ప్రజల మనస్సులో పదిలంగా ఉంటాయని అన్నారు. సంజీవ్ రెడ్డి దంపతులు ఆదర్శప్రాయం అంటూ వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతాడి శ్రీధర్ రెడ్డి, కటూకూరి సతీష్, గోళ్ళ మహేందర్ పెద్ద సంఖ్యలో పలువురు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన బీజేపీ బీఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 50 మంది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నవాబుపేట్ మండల అధ్యక్షుడు మీనపల్లి శివప్రసాద్**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నవాబుపేట్ మండల అధ్యక్షుడు మినపల్లి శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించటానికి ఏర్పాటు చేసి గుర్తింపు కార్డు ఇవ్వాలని ఆయా ప్రాంతాల్లో ప్రెస్ మీట్ పెట్టాలని తెలిపారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లలో ఉద్యమకారులకు, ఉద్యమ కళాకారులకి పది శాతం కేటాయించాలన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు కళాకారులకు కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలన్నారు. ఈ విషయాలపై ఉద్యమకారులందరూ మీ ప్రాంతాలలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## సన్మానం





**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్ 27):**
హయత్ నగర్ డివిజన్ పరిధి నర్సింహ రావు నగర్ కాలనీలోని పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తియ్యైన సందర్భంగా కాలనీ వాసులు ఆదివారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డిని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేదలకు వరం లాంటిది: సుదీర్ రెడ్డి

**బాధిత భర్త నాగరాజు కి 2,50,000 రూపాయల**

**ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి**



**హయత్ నగర్ నీలగిరి వార్త (అక్టోబర్27) :**

సిఎం రిలిఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కాస్ బాగ్ కు చెందిన శ్రీలత గుండెకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయలు, ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది. ఈ మేరకు బాదిత భర్త నాగరాజు కు సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ..పేదల ఆరోగ్య పరిరక్షణకు సిఎం.సహాయనిధి దోహదపడుతుందని అన్నారు.

## అన్నమయ్యపురంలో అలరించిన శివరంజని శిష్యుల స్వరార్చన



**శేరిలింగంపల్లి నీలగిరి వార్త, రంగారెడ్డి జిల్లా బ్యూరో**

అన్నమయ్యపురంలో అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి ఈ శనివారం మధ్యాహ్నం అన్నదానం, సాయంత్రం అన్నమ స్వరార్చన సభక్తిపూర్వంగా అందించారు. స్వరార్చనలో భాగంగా నుండి శ్రీ శృతిలయ మ్యూజిక్ అకాడమీ గురువు శివరంజని , వారి శిష్యులు "సాయి ప్రణవి, చష్మిక షణ్ముఖి సాయి మోక్షద నాగదండి దివిజ. ఏ, సుజాత. వి., హర్షిణి, హారిక సిహెచ్., ఎన్. సి. తరంగిణి, సి. అశ్వీత, శ్రీ కేసరి, ఓం కేసరి, శ్రీ ప్రాఖ్య. బి., జాహ్నవి. ఎస్, వైష్ణో రోషిని. బి., సహస్ర మునుగంటి, శ్రీనిక. పి., శ్రీకాశ్వి. జి., వెంకట శివ రామ ప్రసాద్, నాగరాజ రావు, మాన్విక్ శౌర్య. వి, సంతోషి చైతన్య కుమారి. వై, సాయి చరణ్. ఎన్., నవ్యశ్రీ సి., పి. భారత్, బి.ఎస్. సత్యదేవ్, అరవ్. బి, అభయ్ శ్రీ వత్సవ్, అథర్వ, అఖిల్, అన్విత, అపర్ణ దువ్వూరి, దీక్షిత, గాయత్రి. ఎం, విశిష్ట. పి, వేదాన్ష్ ఆర్యన్. ఎన్, శౌర్య ప్రతాప్ బి.ఎం.వి., కౌశల్ దత్త్ పటేల్, కిరీటి బుట్టి, మేధ" సంయుక్తంగా "వక్రతుండ మహాకాయ, జయ గణనాయక (వీణ: శ్రీ ప్రాఖ్య) నారాయణతే నమో నమో, బ్రహ్మమొక్కటే, గోవింద గోవింద యని కొలువరే, నిగమా నిగమాంతవర్ణిత, గరుడ గమన తవ, శరణు శరణు, పలుకే బంగారమాయెనా, అంబే అంబికే, చక్కని తల్లికి ఛాంగుభళ, వందే హంటెనంతే, అలరులు కురియగ, జగడపు చనువుల జాజర" అనే కీర్తనలకు స్వరసేవ అందించారు. అనంతరం కళాకారులకు, ముఖ్య అతిథికి అన్నమాచార్య భావనా వాహిని పక్షాన సంస్థ వ్యవస్థాపకులు డా. శోభారాజు , సంస్థ మేనేజింగ్ ట్రస్టీ డా. నంద కుమార్ జ్ఞాపికను అందించారు. చివరిగా, శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి అంగనలీరే హారతులతో, పసందైన ప్రసాద నైవేద్యాలతో కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

## మౌలిక వసతులపై ప్రధాన దృష్టి



**కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**హయత్ నగర్ నీలగిరి వార్త (:అక్టోబర్27)**

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆదివారం కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు డివిజన్లోని లక్ష్మీ ప్రియ కాలనీలో కాలనీవాసులతో కలిసి పర్యటించి కాలనీలోని పలు సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు కాలనీలో మౌలిక సదుపాయాల కొరత ఉండడంతో కాలనీవాసులు అవస్థలు పడుతున్నారని కార్పొరేటర్ కి కాలనీవాసులు వివరించారు. ముఖ్యంగా కాలనీ లోని పలు వీధుల్లో భూగర్భ డ్రైనేజ్, మంచి నీట్టి పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదేవిధంగా భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ మరియు మంచి నిట్టి పైప్ లైన్ నిర్మాణం పూర్తయిన చోట సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు కార్పొరేటర్ కి తెలపడం జరిగింది. స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో సమీక్షించి



పటిష్టమైన ప్రణాళికతో దశలవారీగా కాలనీలోని సమస్యలన్నింటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇవ్వడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

## ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలి

**- ఉర్దూ మీడియం నిరుద్యోగ ఉపాధ్యాయ సంఘం**

**- చీప్ విప్ మహేందర్ రెడ్డి కి వినతి పత్రం**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉర్దూ మీడియం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు సహకరించాలని ఉర్దూ మీడియం శిక్షణ పొందిన నిరుద్యోగ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ కు వినతి పత్రం ఇచ్చారు. ఆదివారం వికారాబాద్ జిల్లా పరిధిలోని తాండూర్ పట్టణంలో పట్నం మహేందర్రెడ్డి క్యాంపు కార్యాలయం నందు నిరుద్యోగ ఉర్దూ మీడియం ఉపాధ్యాయ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజా పాషా, అబ్దుల్ నాసర్, అబ్రహం, రేహాన్ తదితరులు పట్నం మహేందర్ రెడ్డి కి ఉర్దూ మీడియం నిరుద్యోగ ఉపాధ్యాయుల పోస్టుల గురించి వినతి పత్రం అందించారు. శిక్షణ పొందిన ఉర్దూ మీడియం నిరుద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకులు రాష్ట్రంలో 666 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కాకుండా గత 20 ఏళ్లుగా ఉన్నాయని వివరించారు. గత ప్రభుత్వం ఉర్దూ మీడియం ఉపాధ్యాయ



పోస్టుల పట్ల నిర్లక్ష్యం వహించింది అన్నారు. ఉర్దూ మీడియం పాఠశాలను మూతపడకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని కోరారు. బీసీ ఎస్సీ, ఎస్టీ తదితర కోటలో మిగిలిపోయిన ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల పోస్టులకు ప్రత్యేక డిఎస్సి నిర్వహించి మెరిట్ విధానం ద్వారా భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డితో చర్చించాలని చీప్ విప్ పట్నం మహేందర్ రెడ్డిని కోరారు. వినతిపత్రంతో స్పందించిన పట్నం మహేందర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డితో నిరుద్యోగుల సమస్యలను వివరిస్తానని తెలిపారు. రాష్ట్రంలో ఉర్దూ మీడియం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

## వేడుక చే(చూ)ద్దాం రండి..!



**నేడు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు**

**ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలకు పిలుపు**

**సర్వం సిద్ధం చేసిన శీనన్న అభిమానులు**

**రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో హోరెత్తించేందుకు రెడీ**

**వేడుకల వివరాలను వెల్లడించిన తుంబూరు దయాకర్ రెడ్డి**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పుట్టిన రోజు వేడుకలను సోమవారం నిర్వహించేందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఊరువాడా సిద్ధం అయ్యింది. కాంగ్రెస్ నేతలు, పొంగులేటి అభిమానులు సేవా కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, బైక్ ర్యాలీలతో ఉమ్మడి జిల్లాను హోరెత్తించేందుకు రెడీ అయ్యారు. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్లను పురవీధుల్లో ఇప్పటికే ఏర్పాటు చేశారు. కాగా ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు. ఉదయం 9.00గంటలకు ఖమ్మం క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై ఖమ్మం ప్రధాన ప్రభుత్వాస్పత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఉ ంటుందన్నారు. ఉదయం 10.30గంటలకు దానవాయిగూడెం, రామన్నపేట కాలనీల్లో రక్తదాన శిబిరం కొనసాగుతుందని పేర్కొన్నారు. 11.00గంటలకు ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్రోడ్ లో రక్తదాన శిబిరం, 11.30గంటలకు కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరం, మధ్యాహ్నం 12.30గంటలకు ఖమ్మంలోని జీవనసంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమాలు ఉ ంటాయన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు శీనన్న జన్మదిన వేడుకల సందర్భంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. రాత్రి 08.00గంటలకు ముదిగొండ వెంకటాపురంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. ఇవేకాక ఇంకా అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలందరూ ఆయా ప్రాంతాల్లో జరిగే వేడుకలు, సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యులవ్వాలని దయాకర్ రెడ్డి కోరారు.

**కరచాలనం ముద్దు...!**
**బొకేలు... శాలువాలు వద్దు..!!**
**నేరుగా వచ్చి శుభాకాంక్షలు తెలిపే వారికి మంత్రి పొంగులేటి సూచన**
**సమాజ, సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు**

బొకేలు... శాలువాలు వద్దని... కరచాలనమే ముద్దని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. పుట్టినరోజు సందర్భంగా సోమవారం తనను నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే మిత్రులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలందరూ అవేమి లేకుండానే రావాలని సూచించారు. బొకేలు, శాలువాలు.. మెమోంటోలు, కేక్ లకు అయ్యే ఖర్చులను సమాజ, సామాజిక కార్యక్రమాలకు వినియోగించాలని కోరారు. అనవసరమైన ఖర్చులను తగ్గించాలన్నారు. ఆయా ప్రాంతాల్లోనూ హంగు ఆర్భాట కార్యక్రమాలను తగ్గించుకుని, పేద విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ, పేద ప్రజలకు వస్త్రాల పంపిణీ, మెడికల్ క్యాంపు, రక్తదాన, అన్నదాన కార్యక్రమాలంటి సేవా కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క తన అభిమాని దీనిని గమనించాలని కోరారు.

## కేటీఆర్‌ను కలిసిన రవిందర్ యాదవ్




**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**
ఆదివారం నాడు నందినగర్ లోని వారి గృహంలో కేటీఆర్ ని కలిసి బయట జరుగుతున్న పోలీసుల అక్రమ అరెస్టుల గురించి వివరించటం జరిగిందని రవిందర్ యాదవ్ తెలిపారు.

## భట్టి అదేశాలతో గ్రామాలకు మిషన్ భగీరథ నీళ్ళు విడుదల

**కార్మికులు ఇబ్బంది పడవద్దు నేను ఉన్న భట్టి హామి.**

**బిభట్టికి ధన్యవాదాలు తెలిపిన మిషన్ భగీరథ కార్మికులు**



**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్27**
గత మూడు రోజులుగా మండల కేంద్రం ముదిగొండతో పాటు మండల పరిధిలోని అయా గ్రామలలో మిషన్ భగీరథ కార్మికులకు ఏడు నేలలుగా జీతాలు రాకపోవటంతో శుక్రవారం నుంది విధులను బహిష్కరించి ఆందోళన చేపట్టారు. దీంతో మూడు రోజులు మండలలో నీళ్ళు రాక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో అదివారం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో భాగంగా పర్యటించిన డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను చిరుమరి గ్రామంలో కలిసి తమ సమస్యలను తెలియజేయగా వెంటనే స్పందించిన భట్టి మీరు ఇబ్బందులు పడవద్దు నేను ఉన్నా మీరు వెంటనే విధులలోకి చేరలన్నారు. వెంటనే అధికారులతో పెండింగ్ లో ఉన్న బిల్లులు గురించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని తమ దృష్టికి వచ్చిన ఈ సమస్యను పరిష్కారిస్తామని హమి ఇచ్చారు. గ్రామాలకు నీళ్ళలను విడుదల చేయాలని స్దానిక అధికారులకు, కాంట్రాక్టులకు అదేశాలను ఇవ్వటంతో కాంట్రాక్టు, కార్మికులు వెంటనే నీళ్ళు వదిలారు. దీంతో గ్రామస్తులు భట్టికి ధన్యవాదాలు తెలిపారు. భట్టి రాకతో తమ సమస్యలు తీరాయని కార్మికులుభట్టికిధన్యవాదాలు తెలిపారు.

## డిప్యూటీ సీఎం భట్టి పర్యటన



**ముదిగొండ నీలగిరి వార్త అక్టోబర్ 27.**
మండల కేంద్రమైన ముదిగొండతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రాష్ట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అదివారం పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, మండల నాయకులు మాజీ జడ్పిటిసి, పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కన్వీనర్ మందడపు నాగేశ్వరరావు (బుల్లెట్ బాబు). ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్, పసుపులేటి దేవేంద్రర్, కందిమళ్ళ వీరబాబు, మల్లెల అజయ్ కుమార్. భూక్య ధర్మానాయక్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నేడు మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం

**మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా నిర్వహణ**



**ఖమ్మం, నీలగిరి వార్తలు అక్టోబర్ 27:**
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినం పురస్కరించుకుని సోమవారం మధ్యాహ్నం 12గంటలకు ఖమ్మం రూరల్ మండలం రాజీవ్ గృహ కల్పలోని మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖమ్మం రూరల్ మండల పీఎస్ఆర్ యూత్ నాయకులు, మండల కాంగ్రెస్ కమిటీ బాధ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరువుతారని తెలిపారు. కావున పీఎస్ఆర్ అభిమానులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# డి.ఎ ప్రకటించినందుకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఉద్యోగుల కృతజ్ఞతలు

### ఖమ్మంలో ఉప ముఖ్యమంత్రి భట్టిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ జెఎసి నేతలు



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**
క్లిష్టసమయంలో సైతం ఉద్యోగులపై మమకారంతో డిఏ ప్రకటించినందుకు గాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కు ఉద్యోగ సంఘాల నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజాభవన్ క్యాంప్ కార్యాలయంలో ఉద్యోగ సంఘాల నేతలు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సత్కరించారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేకున్నా ఉద్యోగుల గురించి ఆలోచించిన ప్రభుత్వం నిజంగా ఉద్యోగ పక్షపాతి అని అన్నారు. ఆర్థిక మంత్రిగా ఉద్యోగుల బాగోగులు ఆలోచించి డి ఏ ప్రకటించడం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నది సాహసోపేపేత నిర్ణయమని నేతలు పేర్కొన్నారు. ఇందుకు రాష్ట్ర జె ఏ సి అధ్యక్షులు మారం జగదీశ్వర్ సైతం హర్షం వ్యక్తం చేశారాన్నారు. నవంబర్ 3వ తేదీన ఖమ్మంలో జరిగే సకల ఉద్యోగుల సమ్మేళనం, వనసమారాధన కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ దేవరకొండ సైదులు టీ జీవో కార్యదర్శి మోదుగు వేలాద్రి టీఎన్జీవోస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, జడ్ ఎస్ జయపాల్ విజయకుమార్, గంగవరపు బాలకృష్ణ, కొమరగిరి దుర్గాప్రసాద్, తాల్లూరి శ్రీకాంత్, ఎర్రా రమేష్, ఆంజనేయులు, పెద్దినేని రాధాకృష్ణ, సగ్గుర్తి ప్రకాశరావు, రుక్మారావు, శంకర్, అస్లాం, మట్టా శ్రీను, తదితరులు పాల్గొన్నారు...

**ఉద్యోగులంతా మా కుటుంబసభ్యులే**
రాష్ట్రంలో ఉన్న ప్రతీ ఉద్యోగి యోగక్షేమాలు చూడటం మా ప్రభుత్వ భాద్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులందరూ మా కుటుంబ సభ్యులని అన్నారు. కేవలం డి ఏ లే కాకుండా ప్రతీ సమస్యను పరిష్కరిస్తామన్నారు.

# ఆర్యవైశ్య పరిచయ వేదిక కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా





**నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**
హైదరాబాద్ నగరంలోని ఎల్బీనగరులో రాజేశ్వరి ఈశ్వర్ ఆధ్వర్యంలో వివాహ పరిచయ వేదికలో పాల్గొన్న ఉపేందర్ మొగుళ్లపల్లి కార్పొరేటర్ ప్రేమ్ రెడ్డి ,బాలరాజు ,ఎల్ వి కుమార్ ,మిగతా ప్రముఖులు జాతీయ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు ఉపేందర్ మొగుళ్లపల్లి.

# భూంపల్లిలో ఘనంగా మైసమ్మ పండుగ చేసిన మాల కుల సంఘం సభ్యులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో పంటలు సమృద్ధిగా పడడంతో నేడు భూంపల్లి లో మాల సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ క్షేత్రంలో ఉన్న మైసమ్మ పండుగ ఘనంగా నిర్వహించారు. వరి మొక్కజొన్న పంటలు చేతికి రావాలని అధిక లాభాలు రావాలని వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న మైసమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న మైసమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మహిళామణులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# 4.74 కోట్లతో యడవల్లి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం అభివృద్ధి

### 13 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు
### ముదిగొండ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో
### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం(ముదిగొండ), నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**
4 కోట్ల 74 లక్షల రూపాయలతో యడవల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన ముదిగొండ మండలంలో పర్య టించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. చిరుమర్రి గ్రామంలో 6 కోట్ల 75 లక్షలతో చిరుమర్రి నుండి వెంకటాపూర్ వరకు చేప ట్టిన బి.టి రోడ్డు నిర్మాణ పనులకు, ముదిగొండలో ఒక కోటి రూపాయలతో ఖమ్మం కోదాడ ఆర్.అండ్ బి. నుండి రాఘ వపురం వరకు చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వెం కటాపురం గ్రామంలో 3 కోట్ల 40 లక్షలతో వెంకటాపురం నుండి లక్ష్మీపురం(వై) వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, యడవల్లి గ్రామంలో యడవల్లి నుండి కట్టకూర్ వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, మాధాపురం గ్రామంలో 5 కోట్ల 80 లక్షలతో చేపట్టిన మాదాపురం నుండి యడవల్లి వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేసారు. ఈ సందర్భంగా యడవల్లి గ్రామంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం ఎప్పుడు జరిగిన ఈ గ్రామం నుంచే ప్రారంభించామని, ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో నన్ను గెలిపించారని, గత ప్రభుత్వాలు సహకరించని నేపథ్యంలో ఆశించిన అభివృద్ధి జరగలేదని, నేడు ప్రజా ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి హోదాలో యడవల్లి గ్రామంలోని లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలతో నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని అన్నారు. లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధి ద్వారా మనందరికీ సుఖ: శాంతులు కలగాలనే ఉద్దేశంతో నిధులు మంజూరు చేసామని, వీటిని వినియోగించుకుని దేవాలయాన్ని బాగా అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. యడవల్లి నుంచి మాదాపూర్ వరకు 8 కోట్ల రూపాయలతో బీటి రోడ్ నిర్మాణం, పాఠశాలకు 40 లక్షలు మంజూరు చేసామని అన్నారు. 13 కోట్ల అభివృద్ధి పనులు యడవల్లి గ్రామంలోనే జరుగుతున్నాయని ఉప ముఖ్య మంత్రి తెలిపారు. ప్రతి నిమిషం చాలా విలువైందని, ఒక నిమిషం కూడా వృధా చేయకుండా ఉరుకులు, పరుగులతో ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని అన్నారు. దీపావళి తర్వాత నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం ప్రారంభిస్తామని గ్రామాలలో పేదల వివరాలను సేకరించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డీఓ జి. గణేష్, అధికారులు, ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య రక్షక కవచ కిట్లు పంపిణీ



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు



**ఖమ్మం(బోనకల్), నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 27:**
అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య రక్షక కవచ కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఆయన మండలంలో పర్య టించి సి.ఆర్.ఆర్. నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పను లకు శంకుస్థాపనలు చేసి, చేప పిల్లల పంపిణీ, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను పం పిణీ చేశారు. ముందుగా తూటికుంట్ల గ్రామంలో పర్య టించి తూటికుంట్ల నుండి గోవిందాపూర్ (ఎల్) వరకు సి. ఆర్.ఆర్. నిధులు 3 కోట్ల 95 లక్షల వ్యయంతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, బ్రాహ్మణ పల్లి గ్రామంలో రాపల్లి నుండి బ్రాహ్మణపల్లి వరకు 2 కోట్ల 45 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కలకోట గ్రా మంలో ఆళ్లపాడు నారాయణ పురం రోడ్డు నుండి కలకోట నారాయణ పురం రోడ్డు వరకు ఒక కోటి 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. బోనకల్ మండలంలోని రెండు లక్షల చేప పిల్లల పంపిణీలో భాగంగా కలకోట పెద్ద చెరువులో లక్ష ఇరవై ఒక్క వేల చేప పిల్లలను విడుదల చేయుటకు చేప పిల్లల పంపిణీ చేసి మంత్రి ప్రారంభించారు. కలకోట జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం భద్రత కిట్లను ఉప ముఖ్యమంత్రి పంపిణీ చేసి మాట్లా డుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికి కాటమయ్య కవచ రక్షక కిట్లను అందించడం జరుగుతుందని, గీత కార్మికుల క్షేమం గురించి, ఆరోగ్యం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఆలో చించి కాటమయ్య రక్షక కవచ కిట్టును రూపొందించడం జరిగిందని అన్నారు. అనంతరం చిరునోముల గ్రామంలో పర్యటించి 3 కోట్ల 20 లక్షలతో చిరునోముల నుండి డబ్బాకుపల్లి వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండలానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గణేష్, ప్రజా ప్రతి నిధులు, బీసీ అభివృద్ధి అధికారి జి.జ్యోతి, ఎక్సైజ్ అధికారులు, గౌడ సంఘం ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోదీ కల



- కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు అన్ని ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం అయ్యింది
- 10 కోట్ల మంది బీజేపీ లో సభ్యులుగా చేరారు
- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి పట్టణంలోని 15 వ వార్డుకి చెందిన బిఆర్ఎస్ నాయకుడు భూమేష్ యా దవ్‌తో పాటు 21 మంది కా మారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి చేతుల మీదుగా కాషాయ కం దువా కప్పుకొని బీజేపీ లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ భారత్ ను విశ్వ గురువుగా చేయాలన్నదే నరేంద్ర మోదీ గారి కల అని వికసిత భారత్ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని అన్నారు. గత 10 ఏళ్ళ కాలంలో బీజేపీ కాశ్మీర్ నుండి కన్యకుమారి వరకు అన్ని ప్రాంతాల్లో బీజేపీ బలోపేతం అయ్యిందనీ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అయ్యి 2 నెలలు కాక ముందే 10 కోట్ల మంది బీజేపీలో సభ్య లుగా చేరారనీ అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కామారెడ్డిలోని అన్ని వార్డులు బీజేపీ గెలిచి ఛైర్మెన్ బీజేపీ కైవసం చేసుకుంటుం దని అన్నారు.

# కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ బదిలీ

- వరంగల్ జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- బాధ్యతలు చేపట్టిన 9 నెలల లోనే బదిలీ
- ఇందిరమ్మ కమిటీలో పేర్ల లొల్లి తోనే బదిలీ వేటు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**
కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాతను అధికారులు బదిలీ చేశారు. ఆమె బాధ్యతలు చేపట్టిన 9 నెలల లోపే బదిలీ కావడం వెనుక ఇటీవల నియమించిన ఇందిరమ్మ కమిటీల వాల్లె కారణమని భావిస్తున్నారు. కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ సుజాతను వరంగల్ జిల్లాకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. ఆమె స్థానంలో ఇంకా ఎవరిని ప్రభుత్వం నియమించలేదు. ఫిబ్రవరి 15న కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టింది, విధి నిర్వ హణలో కమిషనర్ కొంతమంది ప్రజా ప్రతినిధుల ఒత్తిడీల కు తలవగక పోవడమే బదిలీకి కారణం అని తెలుస్తుంది. ఇందిరమ్మ కమిటీలో టిఆర్ఎస్ కౌన్సిలర్ ఇచ్చిన పేర్లు కాకుండా కాంగ్రెస్ నాయకుల పేర్లు రావడంపై కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం విధితమే. జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఇచ్చిన పేర్లను ఫైనల్ చేశామని కమిషనర్ చెప్పడం బదిలీకి కారణమని చర్చ జరుగుతుంది. మరోవైపు కొత్తగా కామారెడ్డి కమిషనర్ గా ఎవరు వస్తారు అనే చర్చ జరుగుతుంది. కామారెడ్డిలో కాంగ్రెస్, బిజెపి, టిఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్ లు ఉండడంతో పాటు స్థానికంగా బిజెపి ఎమ్మెల్యే ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో పాటు బీఆర్ఎస్ కు చెందిన కౌన్సిలర్ లు ఉండడం వల్ల కమిషనర్ గా వచ్చే వారికి మూడు పార్టీల వారి నుంచి ఒత్తిడీలు ఉంటాయని భావిస్తున్నారు.

# డివైడర్‌ను కూల్చిన వారిపై చర్యలు తీసుకోని, వెంటనే డివైడర్ కట్టాలని కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**
కామారెడ్డి పట్టణంలోని జి వి ఎస్ కళాశాల ఎదుట ఉన్న రోడ్డు డివైడర్ ను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేయటం జరిగింది. ఈ విషయంలో విచారణ జరిపి కూల్చి వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అంతే కా కుండా ప్రమాదాలు జరగకుండా వెంటనే కూల్చివేతకు గురైన డివైడర్ ను నిర్మించాలని జిల్లా కలెక్టర్‌కి, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌కి కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పిర్యాదు చేయటం జరిగింది.

# నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొన్న వైశ్య అగ్ర నేతలు



**నీలగిరి వార్త హైదరాబాద్:-**

ఎల్బీనగర్‌లో జి ఎస్ ఆర్ గార్డెన్‌లో జరిగిన తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గొప్ప ప్రథమ కుమారుడు ఉప్పల సాయికిరణ్ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, మరియు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ.

# ముదిరాజులను మోసం చేయాలని చూస్తే ఊరుకోం ఉద్యమిస్తాం

### బీబీపేట మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ రాష్ట్రంలో అత్యధికం గా ఉన్న ముదిరాజు కులస్తులను నాటి పురాణ 2011 జనాభా లెక్కల ప్రకారం 70 లక్షల జనాభా ఉండేది. కోటి పైగా జనాభా కలిగిన ముదిరాజులకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ముది రాజ్ కులస్తులను అణచి వేస్తు న్నాయి. ప్రస్తుతం లెక్కల ప్రకారం ముదిరాజ్ కులస్తులు కోటికి పైగా జనాభా లెక్కల్లో తేలుతుందని మాజీ బీబీపేట ఎంపీటీసీ కొరివి నీరజ నర్సింలు అన్నారు.జనగణన తర్వాత ముదిరాజులకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. కోటికి పైగా ఉన్న ముదిరాజ్. కులా స్థలనకు ప్రత్యేకంగా 10 శాతం రిజర్వేషన్ కమిషన్ను ఏర్పాటు చేసి ముదిరాజులకు పార్లమెంటులో ఉభయసభల్లో బిల్లు కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఉన్నత వర్గాలకు ఈడబ్ల్యూసీగా 10% రిజర్వేషన్ అమలు చేయడం అన్యాయం కాబట్టి వెంటనే సుప్రీంకోర్టు గాని హైకోర్టు గాని దీనిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం బీసీ సబ్ ప్లాన్ బడ్జెట్లో వాటా విధానం కులవృత్తుల వారికి ముదిరాజ్ ప్రత్యేక సబ్సిడీ పథకాలు. ఏకమైన ప్రత్యేకమైన రిజర్వేషన్ల ప్రకారం ముదిరాజులకు. విద్య.. ఉపాధి. వివిధ రంగాలలో రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వాలకు ను విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.